క్లుప్తంగా

క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ షర్ట్స్ పంపిణీ



క్రీడాకారులతో నల్లగొండ వన్‌టౌన్ ఎస్ఐ శంకర్ పాఠశాల ఉపాధ్యాయులు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని బొట్టుగూడ హైస్కూల్‌కు చెందిన క్రీడాకారులకు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్సై శంకర్ టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల దశ నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవా లని సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీగల శంకరయ్య, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బొమ్మపాల గిరిబాబు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ఎన్నిక



అధ్యక్షుడు వెంకటేషం

నకిరేకల్ : నకిరేకల్ పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిర్యాల వెంకటేషం, గౌరవ సలహాదారులుగా గుట్ట శ్యాంసుందర్, పెండెం అంజనేయులు, రాపోలు గురువయ్య, ఉపాధ్యక్షుడిగా దుస్స శ్రీని వాస్, ప్రధాన కార్యదర్శిగా రావిరాల శ్రీనివాస్, కోశాధికారిగా బాల్నే వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా అయిటిపాముల జనా ర్దన్, సభ్యులుగా గజం సూర్యనారాయణ, కా సం రాజశేఖర్, జగన్, రాపోలు వెంకటేష్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

అప్పు చేసి ఉడాయించారని ఎస్పీకి ఫిర్యాదు

నల్లగొండ క్రైం: నకిరేకల్ పట్టణానికి చెందిన తాటికొండ రేణుక, ఆమె భర్త శ్రీనివాసచారి 14మంది వద్ద రూ.కోటి 80 లక్షలు అప్పుగా తీసుకుని పారిపోయినట్లు బాధితులు సోమవారం ఎస్పీ శరత్ చంద్ర పవార్‌కు ఫిర్యాదు చేశారు. నిందితులను పట్టుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాధితులు వనిత, రాధిక, అజీరా, నరేష్, వెంకట్‌రెడ్డి తదితరులు ఫిర్యాదు చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కట్టంగూర్ : మండలంలోని పామనగుండ్ల విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల నేపథ్యంలో మంగళవారం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఆర్ఎన్‌జే కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని పామనగుండ్ల, ఇస్మాయిల్‌పల్లి, పిట్టంపల్లి, భాస్కర్లబాయి గ్రామాలకు కరెంటు సరఫరా ఉండదని తెలిపారు. ప్రజలు, రైతులు, వ్యాపారులు సహకరించాలని కోరారు.

ప్రజావాణికి ఐదు దరఖాస్తులు

కట్టంగూర్ : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఐదు దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌రావు తెలిపారు. రెండు రెవెన్యూ, మూడు పంచాయతీ రాజ్ పనులపై దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీఓ సన్ని అబ్రహం, ఏపీఓ రాం మోహన్, ఏపీఎం సైదులు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

'కఠినంగా వ్యవహరిస్తాం'

చిట్యాల: గంజాయిని సరఫరా చేసే, వినియోగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని చిట్యాల ఎస్ఐ ఎన్.ధర్మా హెచ్చరించారు. చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. చిట్యాల పట్టణంలో రహదారుల పక్కన వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా వ్యాపారులు సహకరించాలని కోరారు.

నేడు వీడియో కాన్ఫరెన్స్

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కజొన్న యజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు చిట్యాల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పాల్గొనాలని కోరారు.

టై, బెల్ట్‌లు పంపిణీ

మర్రిగూడ: మండలంలోని ఖుదాబక్షపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు సోమవారం ఎస్ఐ రంగారెడ్డి దాత మాతంగి నవీన్ అందించిన టై, బెల్ట్‌లు, క్రీడా వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడారంగంలో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో హరిప్రసా ద్, వెంకటేష్, గణేష్, వినయ్, నరసింహ, శ్రవణ్, సాయి, తిరుమలేష్, కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

తీరనున్న తాగునీటి సమస్య

- అమృత్ 2.0 పథకం కింద చండూరు మున్సిపాలిటీకి రూ.9.80కోట్లు మంజూరు
- త్వరలో రెండు ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు
- ఇటీవల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు



ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి (ఫైల్)

చండూరు : చండూరు పట్టణ ప్రజల తాగునీటి సమస్య త్వరలో తీరనుంది. అమృత్ 2.0 పథకం కింద ఇప్పటికే మున్సిపాలిటీకి 9.80కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో త్వరలో రెండు ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించి పట్టణ ప్రజలకు తాగునీటిని అందించనున్నారు. వారం రోజుల క్రితమే ఈ పనులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

పట్టణానికి 21లక్షల లీటర్ల నీటి సరఫరా

చండూరు పట్టణంలో నీటి సమస్య తీర్చేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా కేంద్రం నిధులు 50శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30శాతం, మున్సిపాలిటీ నుంచి మరో 20శాతం మొత్తం కలిపి రూ.9.80కోట్లు మంజూరయ్యాయి. వీటితో 10లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన (ఒక్కోటి 5లక్షల లీటర్లు) రెండు ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించనున్నారు. ఇవే కాకుండా అవసరం మేరకు పైప్‌లైన్లు వేయనున్నారు. నీరు అందని కుటుంబాలకు నల్లాలు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే పట్టణం వ్యాప్తంగా 11లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 13ట్యాంకులు ఉన్నాయి. నూతన ట్యాంకులు, పాతవి కలుపుకుంటే మొత్తంగా 21లక్షల లీటర్ల నీటిని పట్టణంలో సరఫరా చేయనున్నారు.

నీటిని కొనుగోలు చేసుకుని..

మున్సిపాలిటీ పరిధిలో 10వార్డులు ఉన్నాయి. ఇందులో 13000 వేల వరకు ఓటర్లు ఉన్నారు. సరైన ఓవర్‌హెడ్ ట్యాంకులు లేకపోవడంతో అంగడిపేట పరిధిలో అనేక కాలనీల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఆ గ్రామ ప్రజలు ఎక్కువ భాగం మిషన్ భగీరథ నీటికి దూరంగా ఉండి..ప్యూరిఫైడ్ నీటిని కొనుగోలు చేసుకొని తాగుతున్నారు. ఇక నీటి సమస్యకు చెక్ పడుతుండడడంతో అనేక కాలనీల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



చండూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం. అమృత్ 2.0 పథకం అమలుతో నీటి సమస్యకు చెక్ పడుతుంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.

– చంద్రశేఖర్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు

త్వరలో పనులు మొదలు పెడతాం



చండూరు మున్సిపాలిటీకి అమృత్ 2.0 పథకం కింద రూ. 9.80కోట్లు మంజూరయ్యాయి. త్వరలో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు మొదలు పెడతాం. పట్టణంలో నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం.

– నాగ ప్రసాద్, ఏఈఈ, చండూరు మున్సిపాలిటీ

సమరయోధుల త్యాగం మరువలేనిది



గూడపూర్‌లో లక్ష్మమ్మను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మునుగోడు: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం మరువలేనిదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు కుమార్ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని గూడపూర్ గ్రామంలో సమరయోధుడు నన్నూరి రమణారెడ్డి భార్య లక్ష్మమ్మని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంభంపాటి నర్సింహ, దేశిడి వెంకన్న, అక్కెనపల్లి సతీష్, వేముల శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలతో ర్యాలీ

ప్రతి ఒక్కరి ఇంటిపై ఈ నెల 15న జాతీయ జెండాలని ఎగురవేయాలని కోరుతూ బీజేపీ నాయకులు మునుగోడులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్, కార్యదర్శి బోడిగె అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు పెబ్బ జానయ్య, మాదగోని నరేందర్, పందుల వీరేషం, అక్కెనపల్లి సతీష్, దాం విష్ణు, ఈదులకంటి మారయ్య పాల్గొన్నారు.

విరాళం ప్రకటించడంపై కలెక్టర్ అభినందన

నల్లగొండ: జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు జిల్లా అధికారుల సంఘంతో పాటు టీజీఓలు, టీఎన్జీఓల అసోసియేషన్‌లు ఒకరోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించడంపై కలెక్టర్ నారాయణరెడ్డి అభినందించారు. సోమవారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నిధులతో విద్యార్థులకు యూనిఫాం, షూ, టై, బ్యాగులు, క్రీడా సామగ్రి, భోజన ఏర్పాట్లు, బస్ సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, అదనపు కలెక్టర్ శ్రీనివాస్,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీఆర్‌డీఓ రాజ్యలక్ష్మి, డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో సమగ్రశిక్ష ఉద్యోగుల నిరసన



కేతేపల్లి : చెర్కుపల్లి కేజీబీవీ ఎదుట నిరసన తెలుపుతున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

కేతేపల్లి: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్రశిక్ష ఉద్యోగులు సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కేతేపల్లి ఎమ్మార్సీ కార్యాలయం, చెర్కుపల్లి కేజీబీవీ పాఠశాల ఎదుట ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి వేర్వేరుగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్రశిక్షలో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత లేకపోవటంతో పాటు పని భారంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతూ విధులు నిర్వహిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమగ్రశిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. విధి నిర్వహణలో చనిపోయిన ఉద్యోగులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలన్నారు. అనంతరం విధినిర్వహణలో మృతిచెందిన సమగ్రశిక్ష ఉద్యోగులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ పొన్న సైదులు, ఐఈఆర్‌పీలు భారవి, సునీత, సుజాత, పీటీఐ మార్తమ్మ, కేజీబీవీ ఉద్యోగులు మంజుల,సబిత, కల్పన, కాశేశ్వరి, ఉమాదేవి పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులకు నివాళులు

శాలిగౌరారం: విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన సమగ్రశిక్ష ఉద్యోగులకు మండల సమగ్రశిక్ష ఉద్యోగులు సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మొలుగూరి కృష్ణ మాట్లాడారు.కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి కొండా చంద్రశేఖర్, చిత్తలూరి భిక్షమయ్య, గీత, బండారు పరమేశ్ తదితరులు ఉన్నారు.

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరుగుదల



తిప్పర్తి ఉన్నత పాఠశాలలో ఇంకుడుగుంత నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న పాశం రాంరెడ్డి

తిప్పర్తి : ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరుగుతాయని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. సోమవారం ఆయన తిప్పర్తి ఉన్నత పాఠశాలలో ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించనున్న ఇంకుడు గుంత పనులు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ నివాసాల్లో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని కోరారు. దీనిపై ఉపాధిహామీ సిబ్బంది గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంటేశ్వర్‌రెడ్డి, ఏపీఓ శిరీష, ఈసీ జుల్ఫేకర్ అలీ, మాజీ సర్పంచ్ రమేష్, మొష, పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.30లక్షల విలువైన చెక్కులను మండలంలోని 79మంది లబ్ధిదారులకు సోమవారం మర్రిగూడ గ్రామంలో తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాడ్గులపల్లి మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, మాజీ సర్పంచ్‌లు రొట్టెల రమేష్, ప్రవీణ్, నాగేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలకు రూ.లక్ష విరాళం

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైంది. ఈ నెల 15న జరిగే ప్రారంభ వేడుకలకు తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి సోమవారం మండల ప్రత్యేక అధికారి విష్ణుకు రూ.లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ అరుంధతి పాల్గొన్నారు.

● వర్షాలు కురువాలని కప్పకాముడు



వరుణుడు కరుణించాలని కోరుతూ గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన కొందరు మహిళలు సోమవారం కప్పకాముడు ఆడారు. రోకలికి కప్పలను కట్టి వాటిపై నీరు పోస్తూ ఇంటింటికీ తిప్పారు. ఇలా చేస్తే వర్షాలు కురుస్తాయని నమ్మకమని పేర్కొన్నారు. – చండూరు (గట్టుప్పల్)

సంక్షిప్త సమాచారం

వ్యక్తిత్వ వికాస శిక్షకుడిగా చాడ ప్రసాద్

కనగల్: మండల పరిధిలోని పానుగోడు గ్రామానికి చెందిన చాడ ప్రసాద్ వ్యక్తిత్వ వికాస శిక్షకుడిగా ఎంపికయ్యారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 30 రోజుల శిక్షణలో ఆయన పాల్గొన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గంపా నాగేశ్వరరావు, ప్రముఖ సినీనటుడు కేవీ ప్రదీప్ చేతుల మీదుగా వ్యక్తిత్వ శిక్షకుడిగా సర్టిఫికెట్ అందుకున్నారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

నకిరేకల్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యనభ్యసించాలని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రాజనీతి శాస్త్ర విభాగంలో యువజన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు మధుసుదన్‌రెడ్డి, నాగు, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, హరిత, శంకర్, శివశంకర్ పాల్గొన్నారు.

జ్వరపీడితులకు వైద్య పరీక్షలు

తిప్పర్తి: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ ప్రదీప్‌బాబు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి జ్వర పీడితులను గుర్తించారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాసిబ్బంది, రాంమోహన చారి పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించాలి

మర్రిగూడ: డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డీపీఆర్‌ను ఆమోదించకుండా ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో దామెర లక్ష్మీ, నీలకంఠం రాములు, లింగయ్య, ఎల్లయ్య, బొల్లంపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పూడిక తీత పనులు ప్రారంభం

నకిరేకల్ : నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో రైతుల కోరిక మేరకు ఏఎమ్మార్పీ డి–40 కాల్వ నుంచి పూడిక తీత పనులను సోమవారం చేపట్టారు. కాల్వ మొత్తం పూడిక చెట్లతో నిండిపోయింది. దీంతో కాల్వ నుంచి నీటి విడుదల సమయంలో అంతరాయం ఏర్పడుతుంది. స్థానిక రైతుల విజ్ఞప్తి మేరకు విషయాన్ని ఎస్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నందినేని వెంకటేశ్వరావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సొంత ఖర్చులతో జేసీబీ తెప్పించి పూడిక తీత పనులు చేపట్టారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

చండూరు : ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ, రంగారెడ్డి లాజిస్టిక్ అధికారి రవీందర్ కోరారు. సోమవారం చండూరు మండల కేంద్రంలో కార్గో సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు సులభంగా దేశంలో ఎక్కడికైనా పార్సిల్స్ చేరవేసేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో శ్యాంకుమార్, హరిలాల్, యాదయ్య, భీమరపల్లి శ్రీనివాసులు సంఘపు ఓంకారం, రాకేష్, రవీందర్‌రెడ్డి, ప్రశాంత్, బోయపల్లి సతీష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

రెండో విడత దళిత బంధు విడుదల చేయాలని ధర్నా



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నల్లగొండ రూరల్: రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలని కోరుతూ దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. గత ప్రభుత్వం పేద దళితులను గుర్తించి ఆర్థిక భరోసా కల్పించేందుకు దళితబంధు పంపిణీకి లబ్ధిదారులను ఎంపిక చేసిందన్నారు. బ్యాంకుల్లో జీరో ఖాతాను తీయించారని గ్రౌండింగ్ జరిగే లోపే ఎన్నికల నియమావళి అములులోకి రావడంతో లక్ష్యం నెరవేరలేదన్నారు. అనంతరం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పోతెపాక నవీన్, దొడ్డి రమేష్, ఏడుకొండలు, కొప్పోలు విమలమ్మ, మామిడి ఎల్లయ్య, నర్సింహ, రవీందర్, శ్రీను, సురేష్, రాంబాబు, నాగయ్య పాల్గొన్నారు.

ధర్నాకు మద్దతు

నల్లగొండ: దళిత బంధు లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10లక్షలు ఇవ్వాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండలోని కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాకు మద్దతు తెలిపారు.

మెడికో కుటుంబానికి న్యాయం చేయాలి

నల్లగొండటౌన్: కలకత్తాలో ఇటీవల హత్యకు గురైన మెడికో డాక్టర్ మౌమిత దేశ్‌నాథ్ కుటుంబానికి న్యాయం చేయాలని ఐఎంఏ అసోసియేషన్ డిమాండ్ చేసింది. సోమవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన ఐఎంఏ అసోసియేషన్ సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ మౌమితను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. పని ప్రదేశాల్లో వైద్యులకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసేలా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.అనితారాణి, డాక్టర్లు ఆర్.రమేష్, ప్రవీణ్, దామెర యాదయ్య, విజయ్‌కుమార్, విశ్వజ్యోతి,అనూష భరద్వాజ్, కీర్తిరెడ్డి, వినోద్‌కుమార్, సురేష్‌కుమార్,వసంత్‌కుమార్, సుచరిత, పీవీఎన్. మూర్తి, ఏసీహెచ్. పుల్లారావు, ఎస్.గోపాల్‌రెడ్డి, అనంతరెడ్డి, సుధాకర్, పద్మ పాల్గొన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తాం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని మార్కెట్ యార్డులో అమృత్ పథకం కింద రూ. 25కోట్లతో నిర్మిస్తున్న మూడు మంచినీటి పథకాలకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.నకిరేకల్ పట్టణంలో 20వ వార్డులో నీటిని అందించేందుకు అమృత్ పథకాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మురారి శెట్టి ఉమా రాణి, వార్డుల కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, చౌగోని రజితశ్రీనివాస్, గాజుల సుకన్యశ్రీనివాస్, చౌగోని రాములమ్మసైదులు, పన్నాల పావనిశ్రీనివాస్‌రెడ్డి, యాసారం లక్ష్మీవెంకన్న, వంటిపాక సోమ లక్ష్మీ,బానోతు వెంకన్న, దైద స్వప్న, గద్దం స్వామి, గర్శకోటి సైదులు, మట్టిపల్లి కవిత తదితరులు ఉన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి



నల్లగొండ : నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్ అన్నారు. సోమవారం ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహనీయుల విగ్రహాలను శుభ్ర పరుస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని కోరారు. కార్యక్రమంలో మోర్చా నాయకులు చింతా ముత్యాల్‌రావు, చింత శివరామకృష్ణ, నూకల వెంకట్‌నారాయణరెడ్డి, బోగిరి అనిల్‌కుమార్, పోతెపాక శంకర్, బాకి నరసింహ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కట్టంగూర్ : పీఎం పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పబ్బు వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం కట్టంగూర్‌లో ఆయన బీజేపీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాదూరి వెంకట్‌రెడ్డి, కోమటి భాస్కర్ ఉన్నారు.

పేదల అభ్యున్నతే బీజేపీ లక్ష్యం

చండూరు : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే బీజేపీ లక్ష్యమని ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి అన్నారు. బీజేపీ తలపెట్టిన హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని గుండ్రపల్లిలో గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు తిరుమణి కృష్ణయ్య, గుండెల యాదగిరి, తిరుమణి సత్యనారాయణ, కాటం శివ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు



నకిరేకల్‌లో మానవహారం ఏర్పాటు చేసిన విద్యార్థులు

నల్లగొండ: మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా సోమవారం ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మండల విద్యాధికారి అరుంధతి ప్రారంభించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా రామనర్సయ్య, లత కుమారి వ్యవహరించారు.

మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని ర్యాలీ

నకిరేకల్: ఎక్సైజ్ ,పోలీస్ శాఖల ఆధ్వర్యంలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై సోమవారం నకిరేకల్ పట్టణంలో పాఠశాలల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మెయిన్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీఐలు మల్లయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

చండూరు : విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని చండూరు సీఐ వెంకట్ సూచించారు. మిషన్ పరివర్తన్‌లో భాగంగా ఎక్సైజ్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులతో చండూరులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక చౌరస్తాలో మాదకద్రవ్యాల నిర్మూలనపై సీఐ వెంకట్ విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న పాల్గొన్నారు.

నేడు అవగాహన

కేతేపల్లి: డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనర్థాలు, వాటి నిర్మూలనపై వ్యవసాయ, పోలీసుశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహిస్తున్నామని కేతేపల్లి ఏఓ బి.పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు వేదికలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న సమావేశానికి ప్రజాప్రతినిధులు, రైతులు హాజరుకావాలని ఆయన కోరారు.

కనగల్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చర్లగౌరారం ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో పయనించాలి

నాంపల్లి : యువత సన్మార్గంలో పయనించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎక్సైజు ఇంచార్జి సీఐ నందిగామ సైదులు ఆకాంక్షించారు.నాంపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సివిల్ ఎస్ఐ శోభాన్ బాబు, ఎక్సైజ్ సిబ్బంది నాగేశ్వర్‌రావు, అశోక్, నాగరాజు, వియాజ్‌ఖాన్, జానీ ఉన్నారు.



చండూరులో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ వెంకట్